RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 209 బుధవారం, డిసెంబర్ 10 2025, పేజీలు - 8 వెల : 3/-




## ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల

# భారీ ఒప్పందాలు

- రెండో రోజు రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్ ఒప్పందం
- ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల టెక్నాలజీ ఒప్పందం
- రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం
- మూడు దశల్లో ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా రూ.2,500 కోట్ల పెట్టుబడులు
- 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వైలోన్ నెక్సస్ ఒప్పందం
- హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌కు ఏజీపీ గ్రూప్ ఒప్పందం
- రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. రెండోరోజు ఇప్పటివరకూ రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్? స్వామి సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూపిస్తుంది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి : రాష్ట్రంలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకు వచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్(సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో దీని ద్వారా 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.ఇప్పటివరకూ రూ.1.04 లక్షల ఒప్పందాలు : తెలంగాణ రైజింగ్‌గ్లోబల్ సమిట్‌లో రెండోరోజు ఇప్పటివరకు రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇలా పలు ఒప్పందాలు జరుగుతున్నాయి. తెలంగాణలో డెయిరీ విస్తరణ కోసం గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ఒ ప్పందం కుదుర్చుకుంది. ఫుడ్? అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో ఒక ఒప్పందం జరిగింది. రెండు దశల్లో రూ.2 వేల కోట్ల పెట్టుబడులను ఫెర్టిస్ ఇండియా పెట్టనుంది.ఫుడ్ అండ్‌బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్ నిర్మాణానికి వింటేజ్? కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్?రెడ్డిని అరబిందో, భారత్ బయోటెక్ ప్రతినిధులు కలిశారు. అలాగే హెటెరో, ఎంఎస్ఎన్ ఫార్మా ప్రతినిధులు కలిశారు. ఈ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాయి.

## నకిలీ పత్రాల ద్వారా

# ఓటు హక్కు

**- సోనియా గాంధీకి రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు**




**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీకి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. సోనియా గాంధీ నకిలీ పత్రాల ద్వారా ఓటు హక్కు పొందారని ఢిల్లీకి చెందిన న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన కోర్టు సోనియా గాంధీకి నోటీసులు జారీ చేసి సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ కేసులో సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా న్యాయస్థానం సమన్లు జారీ చేసిందిసోనియా గాంధీ పేరును 1980 ఓటర్ల జాబితాలో చేర్చారు. అయితే సోనియా గాంధీ 1983లో భారత పౌరసత్వం తీసుకున్నారు. అంటే సోనియా గాంధీ భారత పౌరసత్వం తీసుకోక ముందే నకిలీ పత్రాలు సమర్పించి ఓటు హక్కు పొందారనేది ఆమెపై ఆరోపణ. ఢిల్లీ న్యాయవాది వికాస్ త్రిపాఠి సోనియాపై పిటిషన్ వేశారు. అయితే సరైన ఆధారాలు లేవనే కారణంతో ఈ కేసును ఈ ఏడాది సెప్టెంబర్‌లో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కొట్టేశారు మెజిస్టీరియల్ కోర్టు ఆదేశాన్ని వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ కోర్టులో సవాలు చేశారు రివిజన్ పిటిషన్ వేశారు. ఈ రివిజన్ పిటిషన్‌ను తాజాగా విచారించిన రౌస్ అవెన్యూ కోర్టుల ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే సోనియా గాంధీ, ఢిల్లీ పోలీసులకు నోటిసులు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 6, 2026కు వాయిదా వేశారు.

## నిబంధనలు జనజీవితాలకు

## భారంగా కాకూడదు



**న్యూ ఢిల్లీ :**కేంద్ర మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక సందేశమిచ్చారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నూతన మార్గదర్శకాల కారణంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.బుధవారం దిల్లీలో జరిగిన అధికార ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ప్రధాని తేల్చి చెప్పారని రిజిజు పేర్కొన్నారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలనే అభిప్రాయాన్ని నరేంద్రమోదీ వ్యక్తం చేశారన్నారు.షోకాజ్ నోటీసులకు బదులిస్తూ ఇండిగో లేఖవిమాన పైలట్ల పనిగంటలపై పరిమితులను విధిస్తూ గత సంవత్సరం కొన్ని నూతన మార్గదర్శకాలను డీజీసీఏ జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చేందుకు అన్ని విమానయాన సంస్థలకు నిర్దిష్ట గడువును ఇచ్చింది. అయితే ఈ గడువులోగా మార్గదర్శకాల మేరకు సంస్థాగత ఏర్పాట్లను ఇండిగో ఎయిర్ లైన్స్ చేసుకోలేకపోయింది. ఈనేపథ్యంలో గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు వందలాది విమానాలను ఇండిగో రద్దు చేసుకుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనిపై ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, సీఓఓ ఇసిడ్రె పోర్క్వెరస్‌లకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు ఎందుకు రద్దు అవుతున్నాయి అనే దానిపై వివరణ ఇవ్వమని ఆ నోటీసుల్లో కోరారు.

## తెలంగాణలో

## చలి పులి పంజా



**హైదరాబాద్ :**రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత విపరీతంగా పెరగడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నా రు. దాదాపు అన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

## ఇండిగోకు డీజీసీఏ షాక్

**- 5 శాతం విమానాల సంఖ్య తగ్గింపు!**



**ఢిల్లీ, డిసెంబర్ 09:** భారత దేశంలో అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్ లైన్స్. 20 సంవత్సరాల చరిత్రలో ఇండిగో మంచి పేరు సంపాదించినా.. డిసెంబర్ 2 నుంచి తీవ్ర సంక్షోభం కొనసాగుతు ంది.ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎక్కువ సంఖ్యలో విమాన షెడ్యూల్స్ కారణంగా సకాలంలో సేవలు అందించలేక ఇబ్బందులు పడుతుంది. ఈ క్రమంలోనే ఇండిగో వింటర్ షెడ్యూల్ లో కొన్ని విమానా స్లాట్స్ ని తగ్గించి.. వాటి ప్లేస్ లో ఇతర ఎయిర్ లైన్స్ ని కేటాయిస్తున్నట్లు కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇండిగో కి షాక్ ఇచ్చింది. ఇండిగో విమాన షెడ్యూల్ ను 5 శాతం తగ్గించినట్లు ప్రకటించింది. ఇండిగో రోజుకు దాదాపు 2,200 దేశీయ, అంతర్జాతీయ విమానాలను నడుపుతుంది.ఉత్తర్వుల ప్రకారం రోజుకు 110 విమానాల సర్వీస్ తగ్గించినట్లవుతుంది. బుధవారం సాయంత్రం వరకు సవరించిన షెడ్యూల్ ని సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల ఇండిగోలో ఏర్పడిన సంక్షేమం దృష్ట్యా, మంగళవారం రాజీవ్ భవన్ లో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిగో తీసుకుంటున్న నిర్ణయాలు.. రీఫండ్, కస్టమర్ కేర్ ఇతర అంశాలపై చర్చించారు. భవిష్యత్ లో దేశంలో ఇలాంటి సంక్షోభం పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తుంది.

## కేసీఆర్ అంటే పోరాటం

## రేవంత్ అంటే వెన్నుపోటు



**హైదరాబాద్:** కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు సమావేశం




**హైదరాబాద్, డిసెంబర్ 09:** స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించేం దుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రము ఖులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశా రు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెంది న పలువురు ప్రముఖులు సమావే శమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు.24 క్రాఫ్ట్సలో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచిం చారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

## జాతీయగీతం బెంగాల్‌కు

# పరిమితం కాదు



**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం వందేమాతరంపై చర్చను చేపట్టిందంటూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిప్పికొట్టా రు. జాతీయగీతం బెంగాల్‌కు మాత్రమే పరి మితం కాదన్నారు. జాతీయగీతాన్ని రాజకీ యాలతో ముడిపెట్టడం దురదృష్టకర మని వ్యాఖ్యానించారు. జాతీయగీతం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో అమిత్‌షా పాల్గొన్నారు.వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడంపై చర్చ ఎందుకని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నారని, అయితే కాలంతో సంబంధం లేకుండా దేశప్రజల్లో వందేమాతరం ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉందని అమిత్‌షా అన్నారు. ఆ గేయానికి గతంలోనూ ఎంతో ఔన్నత్యం ఉందని, 2047లోనూ ఉంటుందని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయ వీరులు ప్రపంచంలో అజ్ఞాతంగా ఎక్కడ కలిసినా వందేమాతరం అని నినదించేవారని అన్నారు. వందేమాతర గీతాన్ని ఎందుకు చర్చించాలని ప్రశ్నించే వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముడిపెట్టి వందేమాతరం కీర్తిని తక్కువచేసి చూపాలని కొందరు అనుకుంటున్నారని విమర్శించారు.నేటికీ మన సరిహద్దుల్లో దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న మన బలగాల నోట నిరం తరం వందేమాతరం మారుమోగుతోందని అన్నారు. తరతరాలకు వందేమాతరం స్ఫూర్తిని స్తోందని, వందేమాతర గీతంపై ఉభయసభల్లోనూ చర్చ జరపడం వల్ల భవిష్యత్ తరాలవారు కూడా మన జాతీయగీతం ప్రాధాన్యత, కీర్తిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. వందేమాతరం అంటూ నినదించిన వారిని ఇందిరాగాంధీ జైళ్లలో పెట్టించారని చెప్పారు. వందేమాతరంపై సోమవారంనాడు చర్చ జరిగినప్పుడు కూడా గాంధీ ఫ్యామిలీకి చెందిన ఇద్దరు గైర్హాజరయ్యారని గుర్తుచేశారు.

# నాగులపల్లి గ్రామంలోఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ నాగులపల్లి విజయలక్ష్మి శివానంద్ గౌడ్









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం నాగులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్తి నాగులపల్లి విజయలక్ష్మి శివానంద్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా. మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరుతున్నాను గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సేవలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్ని సంఘాలు మద్దతు తెలుపుతున్నారు గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే తప్పకుండా తీరుస్తానని అన్నారు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఋణపడి ఉంటానని అన్నారు అనంతరం నాగులపల్లి విజయలక్ష్మి శివానంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏదైతే హామీలు చేసిందో వాటిని తప్పకుండా సంపూర్ణంగా ప్రజలకు అందిస్తామని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం జగ్గారెడ్డి గారి నాయకత్వంలో అన్ని గ్రామ పంచాయతీల ను అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు సర్పంచ్ గా అధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరుతున్నాను అన్నార్ణు

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ నిర్వహణ





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనలతో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గండిమైసమ్మ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విజయ్ దివాస్ కార్యక్రమాన్ని ఆత్మీయంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి నేతలు, పార్టీ కార్యకర్తలు ఘనంగా పుష్పమాలలు సమర్పించి, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ కుటుంబ సభ్యులు మాట్లాడుతూసమగ్ర తెలంగాణ సాధన కోసం వివిధ వర్గాల ప్రజలు చేసిన అపార త్యాగాలు, అమరుల ప్రాణాలు, కేసీఆర్ 11 రోజులపాటు ఆహారం తీసుకోకుండా చారిత్రక ఆమరణ నిరాహార దీక్షు అందరూ కలిసి ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేశాయని గుర్తుచేశారు. కేసీఆర్ దీక్షకు ప్రతిస్పందనగా ఢిల్లీ వణికి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన సందర్భం నేటికి 16 ఏళ్లు పూర్తయిందని వారు పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక రోజును గుర్తుచేసుకుంటూ విజయ్ దివాస్‌ను ప్రతి సంవత్సరం భావోద్వేగపూర్వకంగా జరుపుకోవడం తమ ఉద్యమ చరిత్రకు సత్కారం అని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇందూరి భారతమ్మ

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కంబాలపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్తి ఇందూరి భారతమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా. మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరుతున్నాను గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సేవలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్ని సంఘాలు మద్దతు తెలుపుతున్నారు గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే తప్పకుండా తీరుస్తానని అన్నారు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఋణపడి ఉంటానని అన్నారు అనంతరం సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏదైతే హామీలు చేసిందో వాటిని



తప్పకుండా సంపూర్ణంగా ప్రజలకు అందిస్తామని అన్నారు



రేవంత్ రెడ్డి ప్రభుత్వం జగ్గారెడ్డి నాయకత్వంలో అన్ని గ్రామ పంచాయతీల ను అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు ఇందూరి భారతమ్మను సర్పంచ్ గా అధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరుతున్నాను అన్నారు

# సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదినవేడుకలు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని
పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ గారి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం ఎంఆర్ఎఫ్ యునియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్ర శేఖర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లురాములు గౌడ్ సాబేర్ మాజీ కౌన్సిలర్ లు గుండు రవి కుమార్ నాగరాజు గౌడ్ ఈశ్వర మార్కండేయమందిర చైర్మన్ వెంకన్న బాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కళావతి కాంగ్రెస్ పార్టీ నాయకులు విరన్నస్వామి తుకారాం శరత్ చంద్ర బిట్ల ప్రేమ్ కుమార్ క్రాంతికుమార్ మదుగౌడ్యాదగిరి



రహమత్ 8వ వార్డ్ కార్యకర్తలు కరీం భాయ్ సలీం భాయిలక్ష్మణ



తదితరులు పాల్గొనడం జరిగింది

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**- ఘణపూర్ లో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న : సర్పంచ్ అభ్యర్థి ఆకుల రవి**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఘణపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్తి ఆకుల రవి ని ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి అని ఇంటింటి ప్రచారం నిర్వహించరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు సేవచేసే చేయడం కోసం మరొక సారి అవకాశం ఇస్తే అందుబాటులో ఉంటానని గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే గ్రామంలో నెలకొన్న సమస్యలను తప్పకుండా తీరుస్తానని అన్నారు,మీ అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఋణపడి ఉంటానని అన్నారు, ప్రజా ప్రభుత్వంలో హర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏదైతే హామీలు చేసిందో వాటిని తప్పకుండా సంపూర్ణంగా ప్రజలకు



అందిస్తామని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో గ్రామ పంచాయతీని మారింత అభివృద్ధి పథంలో తిసుకపోవడానికి కృషి చేస్తానన్నారు ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు ఉంగరం గుర్తు కు ఓటు వేసి సర్పంచ్ గా ఆకుల రవి




ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటి%శీ%టి ప్రచారంలో ఓటర్లను ఓటు అభ్యర్థించారు.

# శంకర్ పల్లి మండలంలోని కొండకల్, మొకిల, టంగుటూరు గ్రామాలలో ఎన్నికల భద్రతకు పోలీసుల కవాతు





**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు శంకర్ పల్లి మండలం కొండకల్, మొకిల, టంగుటూరు గ్రామాల్లో మంగళవారం పోలీసులు విస్తృతంగా కవాతు నిర్వహించారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. గ్రామాల ప్రధాన రహదారులు, కాలనీలు, పోలింగ్ కేంద్రాలకు సమీప ప్రాంతాల్లో భారీ పోలీసు బలగాలతో కవాతు చేపట్టారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో పోలీసులు గ్రామాల్లో కనిపించడంతో గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. ఎన్నికల నిర్వహణపై పోలీస్ శాఖ ఎంతటి జాగ్రత్తలు తీసుకుంటున్నదీ ఈ కవాతు ద్వారా స్పష్టంగా కనిపించిందని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం మొకిల సీఐ వీరబాబు, ఎస్సై కోటేశ్వర్ రావు, రాములు, సాయి కృష్ణ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఎన్నికల సమయంలో చిన్న అవాంతరాలు కూడా పెద్ద సమస్యలుగా మారే అవకాశముండటంతో ముందస్తుగా ఈ తరహా భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం, డబ్బు పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. మొత్తంగా ఈ పోలీస్ కవాతు ఎన్నికల ముందు తీసుకున్న కీలక భద్రతా చర్యగా నిలిచిందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# తుది దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడ్డ రోజు డిసెంబర్.9

-( విజయ్ దివస్)





**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
తుది దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పాటుకు తొలి అడుగు పడ్డ రోజు డిసెంబర్ 09 అని శంకర్ పల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం విజయ్ దివస్ సందర్భంగా శంకర్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి విజయ్ దివస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం కదిలి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికీ 16 సంవత్సరాలు అయిందని చెప్పారు. నవంబర్ 29( దీక్షా దివస్) లేకుంటే డిసెంబర్ 9( దీక్ష దివస్) లేదన్నారు. డిసెంబర్ 9 లేకుంటే జూన్ 2 లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మాల చిన్న నరసింహులు, ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బి. శ్రీధర్ నాయకులు శేఖర్ రెడ్డి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో దారుణ ఘటన

**ఆటో ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి**
**పేట్ బషీరాబాద్ పోలీసులు విచారణ ప్రారంభం**



**గుండ్లపోచంపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....**
గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం ప్రాణాంతకంగా మారింది. రాత్రి సుమారు 10 గంటల సమయంలో రైల్వే స్టేషన్ నుండి మెయిన్ రోడ్ వైపు వెళుతున్న ఒక ఆటో, గుర్తు తెలియని వృద్ధ వ్యక్తిని ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, మృతుని వయస్సు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని అంచనా. ప్రమాద సమయంలో ఆయన యాష్ కలర్ రైన్ కోట్, తెలుపు రంగు గల్లా చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వెంట్రుకలు పాక్షికంగా తెలుపు రంగులో ఉన్నాయి. ఈ ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన ఆటో వివరాలు సేకరించడంపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీ కూడా పరిశీలిస్తున్నారు. మృతుడి వివరాలు ఇప్పటికీ తెలియరాలేదు. ఆయనను గుర్తించే వారు లేదా సంబంధించిన సమాచారం తెలిసినవారు వెంటనే పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించమని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:?? **9490617229,?? 8712663248,** సమాజంలోని ప్రతి వ్యక్తి సమాచారం ఇవ్వడం వలన మృతుడి కుటుంబ సభ్యులను గుర్తించడంలో సులభతరం అవుతుందని పోలీసులు తెలిపారు.

# సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎం పి ఆర్





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం రామంతాపూర్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సోనియాగాంధీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా విచ్చేసి కేక్ కట్ చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల కల సాకారం నెరవేర్చిన తెలంగాణ తల్లి అమ్మ సోనియా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తోఫిక్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అగి రెడ్డి,రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు రఫిక్,విజయ్ కుమార్,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,జిల్లా ఎస్ టి సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్,కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,జలీల్ పాషా ,లుకాస్,మార్త, ఉపేందర్ రెడ్డి,బొక్క సురేష్,పేట మురళిముదిరాజ్,సందీప్, భాస్కర్,భాస్కర్ గంగపుత్ర ,రమేష్ నాయక్,రాజు నాయక్,రాజు అన్న,నామ్ రాజీ రెడ్డి,షాగా శ్రీధర్,షకీల్,మిట్టు గౌడ్,ధర్మేంద్ర నాయక్,బుల్లెట్ అశోక్,సంధ్య రాణి,బాబు రావు,అలీమ్,పోలిశెట్టి సుధాకర్,ఏ వెంకట్ రెడ్డి,రాగవేందర్, సంతోష్, శ్రీనివాస్,జిమ్ సందీప్,అరుణ్ సాయి,జిల్లు బురాన్,రజాక్, గాయత్రి, శోభ,అంబికా,పూస సత్తయ్య,జి స్వామి,కె స్వామి,విజయ్,మాలు నాయక్,జంగయ్య,సైదులు,లింగమన్న ,నరేష్ రెడ్డి,విజయ్ ,అశోక్ ,నగమల్లయ్య,నర్సింహ గౌడ్,శ్రీనివాస్,వినోద్ ,కసీమ్,బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కాప్ర డివిజన్ లో సోనియా గాంధీని జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు ఆధ్వర్యంలో కాప్రా తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినవేడుక సందర్బంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ నాయకురాలు ఏ ఐ సి సి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కి శుభాకాంక్షలు తెలుపుతూ కాప్ర లో భారీగా జన్మదినోత్సవ వేడుక నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సాహసోపేత నిర్ణయం తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారాని ఈ సందర్బంగా గుర్తుచేశారు. ఈ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్బంగా మేడ్చల్ జిల్లా ఏ ఎం సి వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ– భారత జాతీయ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సోనియాగాంధీ ప్రపంచ శక్తి వంతమైన నాయకులలో ఒకరని, దేశంలో సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకురాలని పేర్కొన్నారు. యూ పి ఏ అధ్యక్షురాలు గా దేశరాజకీయాలను తనదైన శైలిలో ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను అమ్మలా అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించినా సోనియా గాంధీని సోనియమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ యస్సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, జిల్లాఏ ఎం సి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్,రాకేష్ యాదవ్, తోటకూర శ్రీకాంత్, కే.రాజు, రిజ్వాన్ ఖాన్, సయ్యద్ మూర్తుజా, సంతోష్ చారి, నాగరాజు యాదవ్,జగదీశ్, షాబుద్దీన్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా దళిత జర్నలిస్టుల ఫోరం 11వ వార్షికోత్సవ వేడుకలు

**వాస్తవ తెలంగాణ పత్రిక, పుల్కల్ డిసెంబర్ 09:**
దళిత జర్నలిస్టుల ఫోరం స్థాపించి పదేళ్లు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభసందర్భంగా, మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు కార్యక్రమంలో కేక్ కట్ చేసి జర్నలిస్టులు పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ ఫోరం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్ మాట్లాడుతూ, దళిత జర్నలిస్టుల ఫోరం జర్నలిస్టుల హక్కుల సాధనకు, వర్గాల మధ్య సామాన్య సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర



పోషిస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా చేరవేయడం ప్రతి జర్నలిస్టు యొక్క బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాయకుని గోవర్ధన్, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, పుల్కల్ మండల ప్రధాన కార్యదర్శి బేగరి రవికుమార్, సురేష్, బబ్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండప కూల్చివేతపై చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**- గూడెన్ మెట్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘటన ప్రజల ఆవేదనపై వెంటనే స్పందించిన బి ఆర్ ఎస్ ఎల్పీ, విప్ ఎమ్మెల్యే వివేకానంద**







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....**
127 – రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడిపిఎల్ గూడెన్ మెట్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న గణేష్ మండపాన్ని గత శనివారం మధ్యాహ్నం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ అధికారులు కూల్చివేయడంతో స్థానికులలో తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. ఈ విషయం మండప నిర్వాహకులు, కాలనీ ప్రజలు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ దృష్టికి తీసుకురాగానే, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం దేవాలయాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, “గణేష్ మండప కూల్చివేత విషయాన్ని హౌసింగ్ బోర్డ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం” అని హామీ ఇచ్చారు. ప్రజల మనోభావాలను గౌరవించేలా సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, సతీష్ గట్టోజీ, కార్తీక్ గౌడ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, కాలనీ వర్కర్ ఎస్.శ్రీనివాసులు, అశోక్, ప్రభు, శ్రీకృష్ణ, జి.యాదగిరి, సాయి, నాగరాజు, ప్రవీణ్, టీ.రాజు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తు కు ఓటు వేసి గెలిపించాలి

**- సర్పంచ్ అభ్యర్థి- నర్సుగారి కృష్ణ**




**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గ్రామాభివృద్ధికి పాటుపడేలా కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని మనోహరాబాద్ మండలం జీడీపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నర్సుగారి కృష్ణ ముదిరాజ్ అన్నారు. జీడిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని యువతకు విద్య, ఉద్యోగ కల్పనకు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని, గ్రామంలో ఉన్న గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ళు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలు యువత, రైతులకు లబ్ధి పొందాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యంగా గ్రామ యువతకు ఉద్యోగలపై ప్రత్యేక ద్రుష్టి పెడతానని మరియు పరిశ్రమల లో పనిచేసే కార్మికులకు మేలు చేస్తానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

## మున్నూరు కాపు సోదరులను సన్మానించినా రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్/** మేడ్చల్ జిల్లా గ్రేటర్ హైదరాబాద్ నాగారం లో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ బీజేపీ పార్టీ లో ఎన్నికైన మున్నూరు కాపు సోదరులను మేడ్చల్ జిల్లా బిజెపి జనరల్ సెక్రటరీగా గోనె శ్రీనివాస్ పటేల్,నాగారం మున్సిపల్ బిజెపి జనరల్ సెక్రటరీగా పోతంశెట్టి వెంకటేశ్వర్ రావు పటేల్ ఉపాధ్యక్షులుగా కర్ర వెంకటేశ్వర్ పటేల్ ను ఎన్నికైన సందర్భంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ నాయకులు మామిండ్ల శ్రీనివాస్ పటేల్,వేల్పుల శ్రీనివాస్ పటేల్, ఇందూరి తిరుపతి పటేల్,ఆకుల సత్య నారాయణ పటేల్,నర్సింగ్ రావు పటేల్ మరియు కుల సోదరులు పాల్గొన్నారు.

## జమ్మిగడ్డ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలిస్టేషన్ పరిధిలో సుమారు మూడు గంటల సమయంలో జమ్మిగడ్డ కు చెందిన స్థానికులు ఏరియా పెట్రో కార్ కి ఫోన్ చేసి జమ్మిగడ్డ లక్ష్మి మోటార్ మెకానిక్ షాప్ వద్ద ఒక మగ మనిషి సుమారు 40 నుంచి 45 సంవత్సరాల గల వ్యక్తి రోడ్డుకు పక్కన పడి ఉన్నాడని ఎటు కదలలేని స్థితిలో ఉన్నాడని అతనికి గడ్డం మాచిపోయి జుట్టు మాసిపోయి ఉన్నాడని బ్లూ కలర్ షర్టు ,బ్రౌన్ కలర్ ప్యాంటు వేసుకుని ఉన్నాడు అని , అదేవిధంగా అతని ఎడమ చేయి పైనా భావనమ్మ అనే పేరు కలదు అని తెలుపగా వెంటనే అక్కడికి ఏరియా పెట్రోల్ కార్ అక్కడికి వెళ్లి 108 అంబులెన్స్ పిలవగా వారు వచ్చి చెక్ చేయగా అట్టి వ్యక్తి చనిపోయినట్లు తెలిపినారు. చుట్టుపక్కల విచారించగా చనిపోయిన వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా జమ్మిగడ్డ ప్రాంతంలో భిక్షాటన చేసుకుంటూ రోడ్డు పక్కనే పడుకుంటున్నాడని తెలిపినారు. కావున మృతదేహంను గాంధీ హాస్పిటల్ కు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయబడుతుంది. అని జవహర్ నాగర్ పోలీస్ అధికారులు తెలిపారు.

## రెండవ దశ ఎన్నికల్లో బాగంగా 11వ తేదీనా ఏడు మండలల్లో సెలవు పాటించినా కలెక్టర్ హైమావతి..



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం. ఈనెల 11వ తేదీన జిల్లాలోని గజ్వేల్, మర్కుక్, వర్గల్, జగదేవపూర్, ములుగు, దౌలతాబాద్ మరియు రాయపోల్ మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత ఏడు మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరియు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కావున ఈ అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు..

# సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**- నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు**







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో మంగళవారం కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో యుపీఏ మాజీ ఛైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి సుదీర్ఘకాలంగా న్యాయం చేసిన నాయకురాలు సోనియా గాంధీయే నని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత ఆమెదేనని గుర్తు చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టాలనే అంకితభావంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి స్థాయిలో కట్టుబడి నిలబడ్డ సోనియా గాంధీ సేవలను స్మరించుకుని, నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికప్రజలుపాల్గొనిసోనియాగాంధీ సేవలను స్మరించుకున్నారు.

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ నిర్వహణ







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనలతో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గండిమైసమ్మ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విజయ్ దివాస్ కార్యక్రమాన్ని ఆత్మీయంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి నేతలు, పార్టీ కార్యకర్తలు ఘనంగా పుష్పమాలలు సమర్పించి, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ కుటుంబ సభ్యులు మాట్లాడుతూసమగ్ర తెలంగాణ సాధన కోసం వివిధ వర్గాల ప్రజలు చేసిన అపార త్యాగాలు, అమరుల ప్రాణాలు, కేసీఆర్ 11 రోజులపాటు ఆహారం తీసుకోకుండా చారిత్రక ఆమరణ నిరాహార దీక్షు అందరూ కలిసి ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేశాయని గుర్తుచేశారు. కేసీఆర్ దీక్షకు ప్రతిస్పందనగా ఢిల్లీ వణికి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన సందర్భం నేటికి 16 ఏళ్లు పూర్తయిందని వారు పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక రోజును గుర్తుచేసుకుంటూ విజయ్ దివాస్‌ను ప్రతి సంవత్సరం భావోద్వేగపూర్వకంగా జరుపుకోవడం తమ ఉద్యమ చరిత్రకు సత్కారం అని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే

**- జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర**
**-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య**
**-ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ**







**కుత్బుల్లాపూర్/మేడ్చల్, డిసెంబర్ 09:** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘంనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరఘషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘంఅధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో- కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గంటీడబ్ల్యూజే ఎఫ్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్,మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు,కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా బాల్ రాజ్ పటేల్,కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యూవపురం రవి ఎన్నికయ్యారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..!**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్,**
సోనియా గాంధీ నాయకత్వం. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి.అంటూ నినాదాలు చేశారు, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష సోనియా గాంధీ నెరవేర్చారు, ఆత్మబలిదానాలకు ముగింపు పలుకాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.సామాజిక తెలంగాణ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ అభివృద్ధి.అన్ని సామాజిక వర్గాల భాగస్వామ్యంతో సాధ్యం అవుతుంది.భారత్ జోడో రాహుల్ గాంధీ మార్గదర్శకులు అయ్యారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మూలం సోనియా గాంధీ, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్, ఓ బి సి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్ మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమలత,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ,ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,బత్తుల మధుకర్ యాదవ్, మాజీ సర్పంచ్లు గరిశల సురేందర్ ముదిరాజ్,భేరి ఈశ్వర్, మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చెవిటి ప్రేమలత, ప్రధాన కార్యదర్శి గౌర్ల మల్లీశ్వరి, వినోద,మమత,రేణుక,కనకాల నాగభూషణం బుషి, గోమారం బాల్ రెడ్డి,నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్,కృష్ణ రెడ్డి, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ),కనకాల శివ కుమార్ బిపిటి రాజు,సల్ల వెంకటేష్ యాదవ్,బర్ల సంతోష్ ముదిరాజ్,సద్ది ప్రకాష్ రెడ్డి, వేముల రంజిత్ రెడ్డి, చంద్రయ్య గౌడ్,సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్,సంజీవరావు,ధాత్రిక లింగం వంజరి,బాసురాది నవీన్ యాదవ్,రామకృష్ణ రెడ్డి,పంజగారి ఆంజనేయులు,ప్రవీణ్,నడికొప్పు రంజిత్ ముదిరాజ్,సాయి కుమార్,నర్సింగ్ రావు, ఎర్ర విజయ్ రావు,టైలర్ రాజు గౌడ్, గణేష్,చెవిటి అవినాష్, వెంకటేష్, రాజబొల్లారం పాష, నాగేష్ గౌడ్, ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.






# కొండాపూర్ అభివృద్ధి కొరకు కత్తెర గుర్తుకు ఓటు వేయండి

**- సర్పంచ్ అభ్యర్థి నూకల సాయిరాం యాదవ్.**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** కొండాపూర్ గ్రామ%శీ% అభివ ృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మనోహరబాద్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నూకల సాయిరాం యాదవ్ కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల మద్దతుతో సర్పంచ్ ఎన్నికలలో తను పోటీ చేస్తున్నట్లు తెలిపారు, తనపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ఎలా ఎన్నుకున్నారో అలాగే మీ ఆశీర్వాదంతో సర్పంచ్ గెలుపు కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, గ్రామ పరిధిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు కావడంతో స్థానిక యువతకు ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేసి క ృషి చేస్తాననితెలిపారు, భవిష్యత్తు అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేస్తానని తెలిపారు,

# సర్పంచిని నిరయించే ఆ ఒక్క ఓటు మీదే! – పల్లెకు పయనమవ్వు మిత్రమా



**యాదాద్రి భువనగిరి జిల్లా :** ఎన్నికల్లో ప్రతీ ఓటు విలువైనదే. అందులోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటు జయాపజయాలను నిర?యిస్తుంది. అందుకు గత సర్పంచి ఎన్నికలే సాక్ష్యం. 2019 సంవత్సరంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కేవలం ఒక్క ఓటుతోనే పలువురు అభ్యర్థులు గెలుపోటములను చవిచూశారు. ఎన్నికల ప్రచారంలో చెమటోడ్చి, చిట్ట చివరికి ఒక్క ఓటుతో సర్పంచి పదవి దక్కించుకున్నవారు ఎందరో
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగాపురంలో రామిడి ప్రభాకర్ రెడ్డి ఒక్క ఓటు ఎక్కువ పొంది, సర్పంచి పీఠాన్ని దక్కించుకున్నారు. రామిడి ప్రభాకర్ రెడ్డి ప్రత్యర్థి మర్రి ఆగంరెడ్డికి 226 ఓట్లు వస్తే, ఆయన 227 ఓట్లు పొందాడు. కేవలం ఒక్క ఓటుతో గెలిచి సర్పంచిగా ఎన్నికయ్యారు.కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం కోయపల్లి గ్రామంలో సర్పంచి అభ్యర్థి గెడెం ప్రీతి ఒక్క ఓటుతో సర్పంచి పీఠాన్ని దక్కించుకున్నారు. ఆమె 116 ఓట్లు పొందారు. ప్రత్యర్థి సుహాసినికి 115 ఓట్లు వచ్చాయి.
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని హన్వాడ మండలం ఎల్లంబాయ్‌తండాలో పగిలిబాయ్ (231) సమీప ప్రత్యర్థి సత్యమ్మ (230)పై, కొల్లాపూర్ మండలం బాడుగదిన్నెలో బైరపోగు సువర? (249) సమీప ప్రత్యర్థి చెన్నమ్మ(248)పై ఒక్క ఓటుతో గెలుపొంది ఐదు సంవత్సరాలు సర్పంచిగా కొనసాగారు.ఆదిలాబాద్ గ్రామీణ మండలం పొచ్చర గ్రామానికి చెందిన కంది మమత తన ప్రత్యర్థి అల్లూరి వెంకటమ్మపై ఒక్క ఓటు ఎక్కువ రావడంతో విజయం సాధించారు. మమత 224 ఓట్లు, వెంకటమ్మ 223 ఓట్లు సాధించారుసర్పంచిని నిర?యించిన లక్కీ డ్రా : నిర్మల్ జిల్లా ముథోల్ మండలం బోరిగాం గ్రామంలో ఇద్దరు సర్పంచి అభ్యర్థులు ఎర్రం అమ ృత, బలగారి చిన్నుబాయికి సమాన (494) ఓట్లు లభించాయి. రీ కౌంటింగ్‌లోనూ అంతే వచ్చాయి. దీంతో అధికారులు నిర్వహించిన లక్కీ డ్రాలో ఎర్రం అమ ృత విజేతగా నిలిచారు. ఇదే మండలంలోని ఎడ్‌బిడ్‌తండాలో దూమ నాయక్ తన ప్రత్యర్థి బాబుపై ఒక్క ఓటు తేడాతో సర్పంచి పదవిని కైవసం చేసుకున్నారు. ఇదీ ఓటుకు ఉన్న విలువ.'నా ఒక్క ఓటే కదా! వేసినా, వేయకున్నా తేడా ఏముంది' అనే నిర్లిప్తత వద్దు. విజయాన్ని నిర్దేశించడంలో మీ ఒక్క ఓటే కీలకమయ్యే అవకాశం ఉంది. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఓటు వేసి సమర్థులకు పట్టం కట్టండి.యాదంద్రి భువనగిరి జిల్లా బొమ్మరామారం మండం రంగాపురంలో రామిడి ప్రభాకర్ రెడ్డి ఒక్క ఓటు ఎక%"్క%వ పొంది, సర్పంచి పీం%ా"్న %దక్కించుకం్నారు. రామిడి ప్రభాకర్ రెడ్డి ప్రత్యర్థి మర్రి ఆగంరెడ్డికి 226 ఓట్లు వస్తే, ఆయన 227 ఓట్లు పొందండు. కేవం ఒక్క ఓటుతో గెలిచి సర్పంచిగా ఎ%"్నక%య్యారు.గ్రామాల్లో సరైన ఉపాధి లేక ఎంతో మంది ప్రజలు హైదరాబాద్?కి వలస వస్తుంటారు. వారిలో ఎక్కువమంది తమ ఓటు హక్కును సొంత గ్రామాల్లోనే కలిగి ఉంటారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకమే కావడంతో, అభ్యర్థులు ఎవ్వరినీ వదిలి పెట్టకుండా, నగరానికి వచ్చి ఓటర్లతో సంప్రదింపులు జరిపి, విందులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పంచాయతీ ఎన్నికల సందడి హైదరాబాద్? నగరానికీ వ్యాపించింది.గతంలో ఎంపీగా పోటీ, ఇప్పుడు వార్డు సభ్యుడి కోసం : ఈ అభ్యర్థి ఒకసారి పార్లమెంట్? నియోజక వర్గ స్థానానికీ, రెండు సార్లు అసెంబ్లీ శాసన సభ్యుడిగా పోటీ చేసిన నాయకుడు. కానీ, ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా పోటీ చేస్తుండటం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది. వరంగల్ జిల్లాలోని సంగెం మండలంలోని వంజరుపల్లికి చెందిన మోర్తాల చందర్?రావు 2004లో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా, 2008లో శాయంపేట, 2009లో పరకాల శాసన సభ నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు.
%--మ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల%ో" %హన్వాడ మండం ఎ్లంబాయ్‌తండాలో పగిలిబాయ్ (231) సమీప ప్రత్యర్థి సత్యమ్మ (230)పై, కొల్లాపూర్ మండం బాడుగదిన్నెలో బైరపోగు సువర? (249) సమీప ప్రత్యర్థి చెన్నమ్మ(248)పై ఒక్క ఓటుతో గెుపొంది ఐదు సంవత్సరాు సర్పంచిగా కొనసాగారు.ఆదిలాబాద్ గ్రామీణ మండం పొచ్చర గ్రావ%ూ"కి చెంది%న కంది మమత తన ప్రత్యర్థి అ్లూరి వెంకటమ్మపై ఒక్క ఓటు ఎక%"్క%వ రావడంతో విజయం సాధించారు. మమత 224 ఓట్లు, వెంకటమ్మ 223 ఓట్లు సాధించారు.నా ఒక్క ఓటే కదగా ప్రతి ఒక్కరూ ఓటు వేసి సమర్థుక%" పట్టం కట్టం%డి.'నా ఒక్క ఓటే కదా! వేసినా, వేయకున్నా తేడా ఏముంది' అనే నిర్లిప్తత వద్దు. విజయాన్ని నిర్దేశించడంలో మీ ఒక్క ఓటే కీలకమయ్యే అవకాశం ఉంది. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఓటు వేసి సమర్థులకు పట్టం కట్టండి.3,836 పంచాయతీలకు ఎన్నికలు : రాష్ట్రంలో తొలి దశ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మొదటి విడతకు సంబంధించి 395 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మొత్తం 9,331 వార్డులు ఏకగ్రీవమైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. తొలి విడతలో 8,095 సర్పంచి అభ్యర్థులు, 9,226 వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఈ నెల 11న తొలి విడతలో మిగిలిన 3,836 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి.
రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 415 మంది సర్పంచ్?లు, 8,304 మంది వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండో విడతలో 4,332 పంచాయతీలు, 38,322 వార్డుల్లో ఎన్నికల కోసం ఎస్ఈసీ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే 5 గ్రామ పంచాయతీలు, 107 వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. ఈ నెల 14న రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. మూడో విడత ఎన్నికలు 17న జరుగుతాయి.

# హత్మ హత్య చేసుకొన్నా జిహెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగి నరసింహ.

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నాగర్ పోలిస్టేషన్ పరిధిలో జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ ఉద్యోగి నరసింహ హత్మ హత్య చేసుకొన్నట్లు పోలీస్ అధికారులు ఒక ప్రకటన లో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మిగడ్డ కాలనీకి చెందిన డి నరసింహ %ా/శీ% ఈదయ్య వయసు 42 సంవత్సరాలు. ప్రస్తుతము జిహెచ్ఎంసి నందు చెత్త కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు కలరు. అయితే గత కొంతకాలంగా నరసింహ జమ్మిగడ్డకు చెందిన మాధవితో సన్నిహితంగా ఉంటున్నాడు. అప్పుడప్పుడు ఆమె ఇంటికి వెళ్లి వస్తుండేవాడు. అయితే ఇట్టి విషయంపై నరసింహ భార్య ప్రశ్నిస్తుండేది. అయితే నరసింహ నిన్న రాత్రి 08.12.2025 నాడు రాత్రి 7 గంటల సమయంలో నరసింహ మాధవి ఇంటికి



వెళ్ళినాడు. మాధవి హాల్లో టీవీ చూస్తుండగా నరసింహ బెడ్ రూమ్ కు వెళ్లి తలుపు వేసుకొని పడుకున్నాడు. సుమారు రాత్రి 9:00 సమయంలో మాధవి బెడ్ రూమ్ తలుపులు కొట్టగా నరసింహ ఎంతకి తలుపులు తీయక పోయే సరికి ,మాధవి చుట్టుపక్కల వాళ్ళ సహాయంతో బెడ్ రూమ్ తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా నరసింహ చీరతో సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకొని వేలాడుతున్నాడు. వెంటనే అతనిని కిందికి దింపి కాప్ర లోని లైఫ్ లైన్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు పరీక్షించి న నరసింహ చనిపోయినట్లుగా తెలిపినారు. కావున ఇట్టి విషయంపై నరసింహ తమ్ముడు అయినా దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని పోలీస్ అధికారులు తెలిపారు.

# గుండ్రేడ్డిపల్లి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న : సర్పంచ్ అభ్యర్థి మన్నే బాలమణి కృష?.

**- కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
గుండ్రేడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన్నే బాలమని క ృష? ల కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, నాయకులు పట్లోరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ద ృష్టిలో పెట్టుకొని ప్రతి వీధిని సందర్శిస్తూ గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం బాగు చేయడం, ముఖ్యంగా మహిళలకు, వితంతు, వ ృద్ధాప్య, పెన్షన్లు, నిరుపేదలకు ఇండ్లు వచ్చేలా మంజూరుకు, ప్రత్యేకంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు,ప్రజ సమస్యల పై ద్రుష్టి సారి%శీ%చనున్నట్టు తెలిపారు, ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని, అదనంగా వారికి క్రీడా సామాగ్రి అందించి వారి ప్రతిభను వెలికి తీసే విధంగా పనిచేస్తానని తెలిపారు, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు ప్రజా సేవలో ఉండి గ్రామాభివ ృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపే నాయకత్వం తనదేనని అందుకు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అందుకు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు.

# కవితపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మార్తె కల్వకుంట్ల కవితపై కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మా ధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత సో మవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించి.. నియో జకవర్గ అభివృద్ధిపై విమర్శలు చేసిన నేపథ్యంలో.. దీనికి కౌంట ర్‌గా కృష్ణారావు ఘాటు వ్యాఖ్యలు చేయటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.కవిత సోమవారం జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లిలో పర్యటించి వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కూకట్‌పల్లి హైదరాబాద్‌కు కామధేనువుగా మారిందని ఇక్కడ సుమారు రూ. 2,000 కోట్ల రూపా యల విలువైన భూములను గత ప్రభుత్వం విక్రయించినప్పటికీ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆమె విమర్శించారు.కవిత చేసిన ఈ విమర్శలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అదే స్థాయిలో, వ్యక్తిగత ఆరోపణలతో కౌంటర్ ఇచ్చారు. కవిత చరిత్ర ఏంటో తనకు బాగా తెలుసునని, ఆమె ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కవిత సంగతి.. ఆమె భర్త సంగతి తనకు పూర్తిగా తెలుసునని అన్నారు. 'మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసు. నీ బండారం బయటపెడితే నువ్వు బయట కూడా తిరగ లేవు' అని కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతోనే తాము ఇప్పటి వరకు కవితపై మాట్లాడలేదని స్పష్టం చేశారు.పార్టీలో కీలక నేత అయిన మాజీ మంత్రి హరీశ్ రావును పార్టీ నుంచి వెళ్లగొట్టాలని కవిత ప్లాన్ వేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, కేటీఆర్‌ను అరెస్ట్ చేయించి ఆ తరువాత దోచుకు తినడానికే ప్లాన్ చేశారని మండిపడ్డారు. కవిత భర్త అక్రమాల చిట్టా తన వద్ద ఉందని కూడా కృష్ణారావు హెచ్చరించారు. కవిత లిక్కర్ క్వీన్ అని.. అందుకు ఆమె ఇంట్లో పెరుగుతున్న పెంపుడు కుక్కే నిదర్శనమన్నారు. ఆ కక్కకు ఆమె విస్కీ అని పేరుపెట్టారని.. దీన్నిబట్టే ఆమె లిక్కర్ వ్యాపారం గురి ంచి అర్థం చేసుకోవచ్చునని అన్నారు.కాగా, కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. పార్టీ వ్యతిరేక కార్యక లపాలకు పాల్పడుతున్నారని రెండు నెలల క్రితం ఆమెను అధి నేత కేసీఆర్ సస్పెండ్ చేసారు. ఆ తర్వాత ఆమె జాగృతి పేరుతో కార్యకలపాలు సాగిస్తున్నారు. జనం బాట పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనకు వెళ్లారు. గతంలో హరీష్ రావుపై.. ఇటీవల మాజీ మంత్రి మల్లారెడ్డిపైనా అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో తాజాగా మాధవరం కృష్ణారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

## కాల్పులు జరుపుతాం, బాంబు వేస్తాం
## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్




హైదరాబాద్, డిసెంబర్ 9: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయా నికి మరో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం రేపుతోంది. ఒకేరోజు రెండు సార్లు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో ఎయిర్‌పోర్టు సిబ్బంది అప్రమత్తమయ్యారు. తమకు ఒక మిలియన్ ఇవ్వాలని గుర్తుతెలియని వ్యక్తులు డిమాండ్ చేస్తూ మెయిల్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే ఎయిర్‌పోర్టులోని జనాలపై కాల్పులు జరపడమే కాకుండా బాంబు వేస్తామని మెయిల్ చేశారు. అంతేకాకుండా అమెరికా వెళ్ళే విమానాన్ని హైజాక్ చేసి బెంగళూరులో కూల్చివేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి మెయిల్ వచ్చింది. బెదిరింపు వచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్ వివరాలను ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. మెయిల్ గుర్తించారు.కాగా.. ఈరోజు ఉదయం కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. జాస్పర్ పకార్ట్ అనే (అమెరికా న్యూయార్క్) వ్యక్తి బాంబు బెదిరింపు మెయిల్ చేసినట్టు అధికారులు గుర్తించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి అమెరికా వెళ్ళే విమానాల్లో బాంబు ఉందని విమానాలు టేకాఫ్ అయిన పది నిమిషాల్లో బాంబు పేలుస్తానంటూ బెదిరింపు మెయిల్ పెట్టాడు. బాంబు పేలకూడదు అంటే ఒక మిలియన్ డాలర్‌లు ఇవ్వాలని బెదిరింపులకు దిగాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఎయిర్ పోర్ట్ అధికారులు ఎయిర్ పోర్ట్‌లో అన్ని ప్రాంతాలను తనిఖీలు నిర్వహించారు. అయితే రెండో సారి కూడా అలాంటి మెయిల్ రావడంతో విమానాశ్రయ సిబ్బంది మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి



హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9: మేడారం జాతరకు వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని వరంగల్ ఆర్టీసీ రీజినల్ ఎండీ విజయభాను సూచించారు. గత మేడారం జాతరలో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిందని తెలిపారు. ఈ ట్రాఫిక్ జామ్‌కి కారణం సొంత వాహనాలు విరివిగా రావడమేనని అన్నారు. ప్రైవేటు వాహనాలు నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ వలన ట్రాఫిక్ జామ్ జరిగి మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ప్రైవేట్ వాహనాల వలన జాతర సమయంలో ప్రమాదాలు కూడా జరిగాయని కావున అమ్మవార్లను దర్శించుకోవడానికి మేడారం వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలన్నారు.మేడారం జాతర సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, నడపవలసిన బస్సులు, సిబ్బందికి ప్రయాణికులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల గురించి వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల మెకానికల్ సూపర్‌వైజర్‌లు, ఎస్‌డీఐలు, సేఫ్టీ వార్డెన్లు, స్టోర్ సూపర్‌వైజర్లతో వరంగల్ రీజియన్ మేనేజర్ సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని పనులను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. డిపోల వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. మేడారం జాతర 2026 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరగనుందని జాతర కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు ప్రయాణికుల కోసం చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపాల్సిన బస్సులకు సంబంధించిన ఏర్పాట్లు, సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించారు. మేడారం జాతర కోసం నడిచే బస్సులన్నీ ఒకే లైన్‌లో ఒకదాని తర్వాత ఒకటి వెళ్లేలా డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు మీద బస్సుల ఆపరేషన్ సింగిల్ లైన్‌లో ఉండేలా చూసుకోవాలని, జాతరకు నడపాల్సిన అన్ని బస్సులను ముందుగానే తనిఖీ చేసి, తగిన మరమ్మతులు చేసి జాతరకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. జాతర సమయంలో ఎలాంటి బస్సు రిపేర్లు కానీ ఫెయిల్యూర్లు కానీ రాకుండా చూసుకోవాలన్నారు.

# కడియం శ్రీహరి పదవిలో ఉండేది మూడు నెలలే



లింగాల గణపురం : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై పార్టీ ఫిరాయింపుల వేటు మూడు నెలల్లోపు పడుతుందని జన గామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా లింగాల గణపురం మండ లం లోని పలు గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఇంకా మూడేళ్లు ఎమ్మెల్యేగా ఉంటా నని, ఎంపీగా కడియం కావ్య ఉంటుందని కడియం కలలు కంటున్నాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించకపోతే తాను ఆ గ్రామాలకు నయా పైసా ఇవ్వనని ఓటర్లను కడియం బెదిరిస్తున్నాడని పల్లా ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధులు ఏమైనా కడియం అబ్బ సొమ్మ అంటూ విరుచుకుపడ్డారు. కోన్ కిస్కా గొట్టం గాళ్ల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఖబర్దార్ కడియం పిచ్చి వేషాలేస్తే బీఆర్ఎస్ ఉద్యమించి తాటతీస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు సేవేలి సంపత్, చిట్ల జయశ్రీ, ఉపేందర్ రెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, గ్రామాల బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలు ప్రతి ఒక్కరి బాధ్యత : సీపీ సునీల్ దత్



ఖమ్మం రూరల్, డిసెంబర్ 09 : గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు, రాజకీయ నాయకుల బాధ్యత ఉంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట సర్కిల్ వద్ద గల రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం రూరల్ మండలంకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 14న మండలంలోని గ్రామ పంచాయతీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రచార కార్యక్రమాలు ముగించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున, ఎన్నికల అధికారుల తరపున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతు ందన్నారు. గ్రామంలో ఎలాంటి అలజడులు, గొడవలకు తావిపోవద్దని, వ్యక్తిగత వివాదాలకు చోటు ఇవ్వరాదన్నారు. ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎన్నికల అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. 5 వేల లోపు ఓటర్లు కలిగిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.1,50,000, వార్డు అభ్యర్థి రూ.30 వేల లోపు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు చేసే ఖర్చుపై ప్రత్యేకంగా షాడో టీంలు పసిగడుతున్నాయన్నారు. ఓటర్లను పోలింగ్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చే బాధ్యత ఎన్నికల అధికారులే చూసుకుంటారని, రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకోవద్దన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని తద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందన్నారు.ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వొచ్చన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎట్టి పరిస్థితిలో ర్యాలీలు, డీజేలకు అనుమతి ఉండబోదన్నారు. విజయం సాధించిన అభ్యర్థులు, పరాజయం పాలైన అభ్యర్థులను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే పోలీస్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదు అయితే జీవితాంతం వెంటాడుతాయని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీ పీ సీ (ఏ ఆర్) విజయ్ కుమార్, శిక్షణ కలెక్టర్ అపూర్వ, తాసీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, సిఐలు ముష్కరాజ్, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించుకోవాలి



హనుమకొండ రస్తా, డిసెంబర్ 8: బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి పోస్టర్లను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలోగానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్‌లలో జరిగిన బహిరంగ సభలోగానీ సీఎం రేవంత్‌రెడ్డిగానీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆ మాటే మాట్లాడడం లేదన్నారు. బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యట నలో ప్రధాని నరేంద్రమోడీని కలిసిన సందర్భంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం విచారణ వాయిదా



న్యూఢిల్లీ, డిసెంబర్ 09: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. అసలు అయితే ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది.ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రిసెట్ చేయ్యాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.ఇంతకీ ఏం జరిగిందంటే.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది.

# రోజూ 300 మంది ప్రభుత్వ ఆస్పత్రులకు క్యూ కడుతున్న బాధితులు



హైదరాబాద్ : కుక్క కాటు కేసులు ఆస్పత్రుల్లో ఇటీవల పెరుగుతున్నాయి. ఐపీఎంకు, ఫీవర్ ఆస్పత్రికి బాధితులు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు కుక్కకాటు బాధితులు రోజుకు 300 మందికి పైగా వస్తున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. కుక్కకాటుకు గురైన వారికి నారాయణగూడ ఐపీఎంలో టీకా సదుపాయం ఉంది. నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో టీకాలు, వ్యాక్సిన్ వేస్తున్నారు. అన్ని ప్రభుత్వ, పట్టణ ప్రాథమిక, జిల్లా ఆస్పత్రుల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి.ఫీవర్ ఆస్పత్రికి కుక్క కాటు బాధితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఆస్పత్రిలో కుక్కకాటు వ్యాక్సిన్ ఇవ్వడంతో పాటు రేబిస్ బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఫీవర్ ఆస్పత్రిలో 2023లో 27,172 మందికి చికిత్స అందించగా, 13 మంది రేబిస్?తో చనిపోయారు. 2024లో 29,054 మందికి చికిత్స చేయగా, 16 మంది చనిపోయారు. ఈ ఏడాది 24,705 మందికి వైద్యం అందించారు. 34 మంది రేబిసతో మృతిచెందారు.- ఫీవర్ ఆస్పత్రికి రోజుకు సగటున 60 నుంచి 80 కేసులు వస్తున్నాయి. నెలలో ఒకటి, రెండు కేసులు రేబిసకు సంబంధించినవి ఉంటున్నాయి. ప్రతీ ఏడాది 20 వేలమంది టీకాలు వేసుకుంటున్నారు.- నారాయణగూడ ఐపీఎంకు ఈ ఏడాది ఇప్పటి వరకు 33,765 మంది కుక్కకాటు బాధితులకు వ్యాక్సిన్ ఇచ్చారు. ఐపీఎంను ప్రతీనెల 2,200 నుంచి 2,600 మంది కుక్కకాటు బాధితులు ఆశ్రయిస్తున్నారు.- హయత్‌నగర్ ఆస్పత్రిలో నెలకు 400 మంది చికిత్స పొందుతున్నారు. వనస్థలిపురం ఆస్పత్రికి నెలకు 275-300 మందికి కుక్కకాటు టీకాలు వేస్తున్నారు.- రాజేంద్రనగర్ ఆరోగ్య కేంద్రంలో నెలకు 90-100 మంది, హయత్‌నగర్ నెలకు 300 మంది టీకాలు వేయించుకుంటున్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి.- శేరిలింగం పల్లి, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం ఆరోగ్య కేంద్రాలకు రోజుకు 5 నుంచి 10 మంది కుక్కకాటు బాధితులు వెళ్తున్నారు.- పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజుకు పది మందికిపైగా కుక్కకాటు బాధితులు వ్యాక్సిన్లు వేయించుకుంటున్నారు.- కింగ్‌కోఠి, అమీర్‌పేట ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులు, కొండాపూర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ఆస్పత్రులతోపాటు, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం, శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట, రాయదుర్గం ఆరోగ్య కేంద్రాలలో కుక్కకాటుకు వ్యాక్సిన్ వేస్తున్నారు.- ఫీవర్ ఆస్పత్రికి రేబిస్ బాధితుల సంఖ్య పెరుగు తుంది. ప్రతీనెల ఒకరిద్దరు ఆస్పత్రిలో చేరుతున్నారు.కుక్క కరిస్తే.కుక్క కరిస్తే వెంటనే ఫస్ట్ ఎయిడ్ చేసుకుని వైద్యుడి వద్దకు వెళ్లి టీటీ ఇంజెక్షన్ చేయించుకోవాలి. తర్వాత టీకా, వ్యాక్సిన్ వేయించుకోవాలి. కుక్క కాటుకు గురైన వారికి యాంటీరెబీస్ వ్యాక్సిన్(ఏఆర్వీ), రేబీస్ ఇమ్యునోగ్లాబులిన్(రిగ్)వ్యాక్సిన్‌లు ఇస్తామని వైద్యులు తెలిపారు.- కుక్క కరచిన చోట కారం, పసుపు వంటివి వేసి కట్టు కట్టవద్దు- సొంత వైద్యం, చిట్కా, నాటు వైద్యం చేయొద్దు- కుక్క కరిసిన ప్రాంతాన్ని డెటాయిల్, సబ్బుతో శుభ్రంగా కడగాలి- కుక్క కరిచిన భాగంలో ఆయింటిమెంట్ పెట్టాలి.తీవ్రతను బట్టి వ్యాక్సిన్.రేబిస్ వ్యాధి సోకితే ప్రాణానికి ముప్పు. పిచ్చికుక్క, వీధికుక్కలు, పెంపుడు కుక్కలు కరిచినా వెంటనే వైద్య చికిత్సలు తీసుకోవాలి. టీకా వేయించుకున్న తర్వాత 48 గంటల్లోగా తీవ్రతను బట్టి ఇమ్యున్ గ్లోబులిన్ (రిగ్)వ్యాక్సిన్ తీసుకోవాలి. రేబిస్ వ్యాధి ఉన్న కుక్క కరిస్తే దానికి అనుగుణంగా అవసరమైన వ్యాక్సిన్ వేయించుకోకపోతే ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంది. రేబీస్ సోకిన వారిలో జ్వరం, కన్ఫ్యూజన్, యాంగ్జయిటీతో పాటు హైడ్రో ఫోబియా, ఫొటో ఫోబియా, ఎయిర్ ఫోబియా ఉంటాయి.

## తెలంగాణలో స్కూళ్లకు 6 రోజులపాటు సెలవు




హైదరాబాద్: సాధారణంగా స్కూల్ విద్యార్థులు ఎప్పుడు హాలిడేస్ వస్తాయా.. ఎలా ఎంజాయ్ చేయాలా అని తెగ ఎదురు చూస్తుంటారు. ఎప్పుడూ చదువులో మునిగిపోయే విద్యార్థులకు హాలిడేస్ ఎంతో రిలాక్స్ ఇస్తుంటాయి. వారాంతపు సెలవులు, పండగలు, ఇతర సెలవులతో ఒత్తిడి తగ్గి సరదాగా గడిపే అవకాశం లభిస్తుంది. ఆ సమయంలో ఆటలు ఆడటం, కొత్త విషయాలు తెలుసుకోవడం, కుటుంబంతో విహారయాత్రలకు వెళ్లే ఛాన్స్ ఉంటుంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు ఆరు రోజులపాటు సెలవులు రాబోతున్నాయి. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఏకంగా ఆరు రోజుల పాటు సెలవులు దొరకనున్నాయి. తొలి విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 10, 11 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు కూడా జారీ చేశారు.ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఆ రెండు రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో రెండు రోజులు కలిసి వచ్చాయి. మూడో విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 16, 17 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ప్రకటించారు. ఎందుకంటే పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడంనిర్ణయం తీసుకుంది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, కార్మికులకు నెలవారి వేతనంతో కూడిన హాలిడే 11వ తేదీన ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండగ, 26న బాక్సింగ్ డే, 28 ఆదివారం స్కూల్స్ కి సెలవులు రావడంతో విద్యార్థులు ఖుషీ ఖుషీగా ఉన్నట్లు తెలుస్తోంది.

# కటక్ టీ20లో తెలుగబ్బాయ్ చారిత్రాత్మక రికార్డ్





దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో 4 పరుగులు చేసిన వెంటనే టీం ఇండియా యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ ఒక భారీ రికార్డును బద్దలు కొట్టాడు. ఒక విషయంలో అతను మిగతా భారత బ్యాట్స్‌మెన్‌లందరినీ అధిగమించాడు. టీం ఇండియా యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ ఒక భారీ రికార్డును సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ అతనికి ప్రత్యేకమైనది. గతంలో ఏ ఇతర భారతీయ ఆటగాడు సాధించని ఘనతను అతను సాధించాడు.టీం ఇండియా యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ ఒక భారీ రికార్డును సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ అతనికి ప్రత్యేకమైనది. గతంలో ఏ ఇతర భారతీయ ఆటగాడు సాధించని ఘనతను అతను సాధించాడు.కటక్‌లోని బారాబతి స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ నాలుగు పరుగులు చేయడం ద్వారా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దీనితో, 25 ఏళ్ల వయసులోపు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు చేసిన తొలి భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.కటక్‌లోని బారాబతి స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ నాలుగు పరుగులు చేయడం ద్వారా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దీనితో, 25 ఏళ్ల వయసులోపు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు చేసిన తొలి భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.తిలక్ వర్మ కేవలం 23 సంవత్సరాల 31 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు, ఈ ఘనత సాధించడానికి 34 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. తిలక్ కంటే ముందు, 25 సంవత్సరాల 65 రోజుల వయసులో 1,000 %ు20×% పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడు అభిషేక్ శర్మ. తిలక్ వర్మలలో 1,000 పరుగులు చేసిన 13వ భారతీయ క్రికెటర్ కూడా అయ్యాడు.తిలక్ వర్మ కేవలం 23 సంవత్సరాల 31 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు, ఈ ఘనత సాధించడానికి 34 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. తిలక్ కంటే ముందు, 25 సంవత్సరాల 65 రోజుల వయసులో 1,000 పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడు అభిషేక్ శర్మ. తిలక్ వర్మ %ు20×%లలో 1,000 పరుగులు చేసిన 13వ భారతీయ క్రికెటర్ కూడా అయ్యాడు.తిలక్ వర్మ కూడా అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించిన ఐదవ భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 27 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకుని ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 28 ఇన్నింగ్స్‌లతో జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు.తిలక్ వర్మ కూడా అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించిన ఐదవ భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 27 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకుని ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 28 ఇన్నింగ్స్‌లతో జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు.ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడాడు. అతను 32 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో కేవలం 26 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతను ఈ సిక్స్‌ను నేరుగా గ్రౌండ్ వెలుపల కొట్టాడు.ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడాడు. అతను 32 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో కేవలం 26 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతను ఈ సిక్స్‌ను నేరుగా గ్రౌండ్ వెలుపల కొట్టాడు.

# ఇండిగో సంక్షోభం 7 రోజుల్లో రూ.38,000 కోట్ల నష్టం





మంగళవారం కూడా స్టాక్ మార్కెట్ గణనీయమైన క్షీణతను చవిచూసింది. సెన్సెక్స్, నిఫ్టీ కుప్పకూలాయి. ఇంతలో తీవ్ర సంక్షోభంతో సతమతమవుతున్న ఇండిగో ఎయిర్‌లైన్స్ క్షీణత మందగించినట్లు కనిపించింది. కానీ అది రెడ్ జోన్‌లోనే ఉంది. గత ఏడు రోజులుగా కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం కారణంగా కంపెనీ గణనీయమైన నష్టాలను చవిచూసింది. దాని మార్కెట్ క్యాప్ %వి%4.3 బిలియన్లు (రూ. 38,000 కోట్లకు పైగా) తగ్గింది. గణనీయమైన నష్టాలను కలిగించిన ఈ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులు ఇప్పుడు విక్రయించాలా, ఉంచాలా లేదా మరిన్ని కొనాలా అనే సందిగ్ధతను ఎదుర్కొంటున్నారు.ఇండిగో 7 రోజుల్లో భారీ నష్టాన్ని చవిచూసింది:స్టాక్ మార్కెట్ పతనం మధ్య ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ స్టాక్ కూడా మంగళవారం దాదాపు 1% క్షీణతతో నష్టాల్లో ట్రేడవుతోంది. ఈ ఎయిర్‌లైన్ స్టాక్ మునుపటి ట్రేడింగ్ రోజున 9% పడిపోయింది. ఇండిగో విమాన సంక్షోభం నుండి ఏడు రోజులు గడిచాయి. కార్యకలాపాలు ఇంకా సాధారణ స్థితికి రాలేదు. ఈ సంక్షోభం మధ్య ప్రయాణికులు భారీ సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, ఇండిగో షేర్‌లో పెట్టుబడి పెట్టిన వారు కూడా భారీ నష్టాలను చవిచూశారు.రాయిటర్స్ నివేదిక ప్రకారం.. సంక్షోభం కారణంగా గత ఏడు రోజుల్లో ఇండిగో స్టాక్ 17% కంటే ఎక్కువ పడిపోయింది. దాని మార్కెట్ క్యాప్ రూ.1.89 లక్షల కోట్లకు పడిపోయింది. తత్ఫలితంగా కేవలం ఏడు రోజుల్లోనే అది %వి%4.3 బిలియన్లను కోల్పోయింది. భారతీయ రూపాయలలో లెక్కించినట్లయితే స్టాక్ క్షీణత పెట్టుబడిదారుల రూ.38,708 కోట్ల వరకు కోల్పోవాల్సి వచ్చింది.

# తగ్గిన బంగారం ధరలు



రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. మంగళవారం (డిసెంబర్ 9 2025) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.330 మేర తగ్గి.. రూ.1,30,090 గా ఉంది.22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.300 మేర తగ్గి.. 1,19,250 గా ఉంది.వెండి కిలో ధర రూ.1000 మేర పెరిగి.. 1,90,000 లుగా ఉంది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ.1,99,000 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,240, 22 క్యారెట్ల ధర రూ.1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,910.. 22 క్యారెట్ల ధర రూ.1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,30,090, 22 క్యారెట్లు రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు

# హాఫ్ సెంచరీతో హార్దిక్ శివతాండవం




కటక్ లోని బారాబతి స్టేడియంలో జరిగిన తొలి టీ20లో దక్షిణాఫ్రికాకు 176 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది.భారత జట్టు తరపున హార్దిక్ పాండ్యా 59 పరుగులు (28 బంతులు) చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతను 25 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అంతేకాకుండా, పాండ్యా టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 100 సిక్సర్లను కూడా పూర్తి చేసుకున్నాడు.పాండ్యా కాకుండా తిలక్ వర్మ 26, అక్షర్ పటేల్ 23 పరుగులు చేశారు. అభిషేక్ శర్మ 17, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 12 పరుగులు చేశారు.దక్షిణాఫ్రికా తరపున లుంగి న్గిడి మూడు వికెట్లు పడగొట్టాడు. లూథో సిపామ్లా రెండు వికెట్లు పడగొట్టాడు. డోనోవన్ ఫెర్రీరా ఒక వికెట్ పడగొట్టాడుభారత్ (ప్లేయింగ్ %శ×%): అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ(కీపర్), అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి, అర్ష్‌దీప్ సింగ్. తొలి టీ20లో దక్షిణాఫ్రికాపైనే చెలరేగాడు. క్రీజులోకి వచ్చీరాగానే ఈ ఆల్‌రౌండర్ ఫోర్లు, సిక్సర్లు బాదేయగా టీమిండియా భారీస్కోర్ చేసింది. పవర్ ప్లేలో లుంగి ఎంగిడి(3-31) విజృంభణతో కష్టాల్లో పడిన జట్టును ఓపెనర్ అభిషేక్ శర్మ(17), తిలక్ వర్మ(26)లు ఆదుకున్నారు. వీరిద్దరి తర్వాత అక్షర్ పటేల్(23) జతగా పాండ్యా చితక్కొట్టాడు. చివరి ఓవర్లో 12 రన్స్ పిండుకోవడంతో ప్రత్యర్థికి 176 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిం డియా.వన్డే సిరీస్‌లో అదిరే ఆటతో సఫారీలకు చెక్ పెట్టిన భారత జట్టు టీ20 తొలి పోరులో భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. టాపార్డర్ విఫలమైనా.

# లక్షలు సంపాదించాలనుకునే వారి కోసమే ఈ బిజినెస్



వ్యాపారం చేయాలనే స్ట్రాంగ్ విల్ ఉండాలే కానీ.. ఎంతటి రిస్క్ ఉన్న బిజినెస్‌లోనైనా సక్సెస్ అవ్వొచ్చు. అయితే కాన్ఫిడెన్స్‌తో పాటు ఆ బిజినెస్‌లోకి దిగే ముందే దాని గురించి మంచి అవగాహన కలిగి ఉండాలి. ఇప్పుడు అలాంటి రిస్క్‌తో కూడిన బిజినెస్ ఐడియా గురించి తెలుసుకుందాం..సాధారణంగా నగరాల్లోనే పెద్ద పెద్ద కాలేజీలు ఉంటాయి. అందులో చదువుకునేందుకు విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. వారిలో చాలా మంది ఆ కాలేజీకి దగ్గరల్లోని హాస్టల్స్‌లో ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో సరైన వసతులు లేకుండా ఉండే హాస్టల్స్ చాలా ఉన్నాయి. హాస్టల్ ప్రారంభించినప్పుడు ఉండే సౌకర్యాలు, భోజన వసతులు తర్వాత తర్వాత ఉండవు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలకు దగ్గర్లో హాస్టల్ నిర్వహిస్తే మంచి ఆదాయం పొందవచ్చు.అయితే నేటి యువతరానికి తగ్గట్లు హాస్టల్‌లో సౌకర్యాలు కల్పించడంతో పాటు భోజనం కూడా శుభ్రంగా, రుచిగా అందించగలిగితే మార్కెటింగ్ అవసరం లేకుండానే ఈ బిజినెస్‌లో సూపర్ సక్సెస్ అవ్వొచ్చు. అయితే హాస్టల్ బిజినెస్ చేయడానికి పెట్టుబడి కూడా గట్టిగానే అవసరం అవుతుంది. హాస్టల్ బిల్డింగ్ రెంట్, ప్రతి రూమ్‌లో ఫ్యాన్లు, లైట్లు, బెడ్లు, కిచన్ సెటప్, వంట వాళ్లు ఇలా ఓ రూ.20 లక్షల పెట్టుబడి అవసరం అవుతుంది. అలాగే కాలేజీలకు సెలవులు ఉన్నప్పుడు కూడా ఆదాయం ఉండదు. వీటిని భరించగలిగి, ఓ 100 మంది ఉన్న కుటుంబాన్ని నడిపించేంత ఓపిక ఉంటే మాత్రం హాస్టల్ బిజినెస్‌లో సక్సెస్ అవ్వొచ్చు.

# టీమ్‌లోకి రావాలంటే రూ.1.2 లక్షల డీల్ బీసీసీఐ కళ్ల ముందే భారీ స్కామ్




ప్రపంచ క్రికెట్‌ను ఐసీసీ నడిపినట్టే, భారత క్రికెట్‌ను బీసీసీఐ నడుపుతుంది. కొత్త టాలెంటును వెలికితీయడంలో ఆటగాళ్లను అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధం చేయడంలో బీసీసీఐ ఎంతో కృషి చేస్తోంది. అయితే పుదుచ్చేరిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ బీసీసీఐ కళ్ల ముందు జరుగుతున్న ఫేక్ అండ్ ఫ్రాడ్ వ్యవహారం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.పుదుచ్చేరిలో క్రికెట్ టీమ్‌లలోకి రావడానికి ఆటగాళ్లు షార్ట్‌కట్ ఎంచుకుంటున్నారు. కొంతమంది వ్యక్తులు బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పుదుచ్చేరికి పనిచేస్తూ, డబ్బు కోసం ఈ దందా నడుపుతున్నారు. డబ్బు తీసుకుని ఫేక్ అడ్రస్?లు క్రియేట్ చేయడం, అర్హత ధృవీకరణ పత్రాలను అందిస్తున్నారు. బీసీసీఐ అండర్లోనే జరుగుతున్న ఈ అక్రమాన్ని ప్రముఖ మీడియా దర్యాప్తులో బయటపడింది.గత 3 నెలల్లో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని 2,000కు పైగా ఆటగాళ్ల రిజిస్ట్రేషన్ ఫారాలను పరిశీలించింది. డజనుకు పైగా మాజీ, ప్రస్తుత ఆటగాళ్లు, అధికారులతో మాట్లాడింది. అంతేకాకుండా నివాస, విద్యా సంస్థలకు సంబంధించిన అనేక చిరునామాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత ఈ నిజాలు వెలుగులోకి వచ్చాయి.ఈ దర్యాప్తు ద్వారా ఒక వ్యవస్థీకృత చట్టవిరుద్ధ వ్యవస్థ నడుస్తున్నట్లు తేలింది. దీనిని అక్కడి ప్రైవేట్ క్రికెట్ అకాడమీ కోచ్‌లు నిర్వహిస్తున్నారు. వీరు వేరే రాష్ట్రాలకు చెందిన క్రికెటర్ల కోసం నకిలీ డాక్యుమెంట్లు క్రియేట్ చేస్తున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం పుదుచ్చేరిలో ఉండాల్సిన ఒక సంవత్సరం నివాస అవసరాన్ని ఇలా నకిలీ పత్రాలతో పూర్తి చేయించి, ఆ ఆటగాళ్లను స్థానిక ఆటగాళ్లుగా మారుస్తున్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్యాకేజ్ రూపంలో రూ.1.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తానికి జరుగుతోంది. ఈ అక్రమ మార్గమే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పుదుచ్చేరి వివిధ వయో వర్గాల జట్లలో స్థానం సంపాదించడానికి దారి అవుతోంది.ఈ అక్రమాలకు అతిపెద్ద సాక్ష్యం ఏమిటంటే.. వివిధ జట్లలో ఆడుతున్న 17 మంది స్థానిక క్రికెటర్లు మోతీనగర్‌లోని ఒకే ఆధార్ చిరునామాను ఉపయోగిస్తున్నారు. అయితే, ఆ ఇంటి యజమానిని సంప్రదించినప్పుడు, అద్దె చెల్లించనందున ఆ అద్దెదారులను నెలల క్రితమే ఖాళీ చేయించామని తెలిసింది. ఈ సిస్టమ్ వల్ల పుదుచ్చేరిలో పుట్టిన స్థానిక ఆటగాళ్లు అవకాశాలు కోల్పోయి, తీవ్రంగా నష్టపోతున్నారు. గత 4 సంవత్సరాలలో పుదుచ్చేరి 29 రంజీ మ్యాచ్‌లు ఆడింది, కానీ అందులో పుదుచ్చేరిలో పుట్టిన ఆటగాళ్లు కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. ఈ సీజన్‌లో జరిగిన వీనూ మన్కడ్ ట్రోఫీ ఓపెనింగ్ మ్యాచ్‌లో కూడా జట్టులోని 11 మందిలో 9 మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారే కావడం గమనార్హం.

# జీరో బ్యాలెన్స్ అకౌంట్ ఉన్నవారికి ఇవన్నీ ఫ్రీ అని తెలుసా.




జీరో బ్యాలెన్స్ ఉన్న బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలకు ఉచిత సౌకర్యాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( పొడిగించింది. ఈ ఖాతాలను తక్కువ ఖర్చు లేదా మేకప్ ఎంపికలుగా పరిగణించవద్దని, సాధారణ పొదుపు ఖాతాల మాదిరిగానే వారికి సేవలను అందించాలని రిజర్వ్ బ్యాంక్ బ్యాంకులను ఆదేశించింది. ఎవరైనా లిఖితపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే బ్యాంకు 7 రోజుల్లోపు పొదుపు ఖాతాను %దీూదీణ%గా మార్చాలి. ఈ సూచనలు వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయి.కస్టమర్ కోరితే బ్యాంకులు తమ ప్రస్తుత పొదుపు ఖాతాలను ఖాతాలుగా మార్చుకోవాలని కోరారు . కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి %దీూదీణ% ఖాతాలో నగదు డిపాజిట్ చేసే, ఆన్‌లైన్‌లో డబ్బును అభ్యర్థించే లేదా చెక్కు ద్వారా అభ్యర్థించే సౌకర్యం ఉండాలి. అలాగే ఒక నెలలో ఎన్నిసార్లు డబ్బును డిపాజిట్ చేయవచ్చనే దానిపై ఎటువంటి పరిమితి ఉండదు.ఈ సౌకర్యాలు ఫ్రీ.కస్టమర్లు ఎలాంటి వార్షిక రుసుము లేకుండా %ూూవీ% డెబిట్ కార్డును పొందుతారు.కనీసం 25 పేజీల చెక్‌బుక్, ఉచిత ఇంటర్నెట్ మొబైల్ బ్యాంకింగ్, ఉచిత పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ కూడా ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి.
నెలకు కనీసం నాలుగు సార్లు విత్‌డ్రాలు ఉచితం.

# హీరో రాజశేఖర్‌కు ప్రమాదం



టాలీవుడ్ ప్రముఖ నటుడు రాజశేఖర్ కు ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. సినిమా షూటింగ్ లో ఆయన గాయపడ్డారని సమాచారం. కాలికి తీవ్ర గాయం కావడంతో వెంటనే ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లారని, అక్కడ వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారని తెలుస్తోంది. ప్రస్తుతం నటుడి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. ప్రస్తుతం తమిళంలో విజయవంతమైన 'లబ్బర్ పందు' రీమేక్‌లో నటిస్తున్నారు రాజశేఖర్. ఈ చిత్రంలో విశ్వదేవ్ రాచకొండ హీరోగా నటిస్తుండగా, రాజశేఖర్ కుమార్తె శివాని హీరోయిన్‌గా కనిపించనుంది. అలాగే సీనియర్ హీరో, హీరోయిన్లు రాజశేఖర్, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు . ఇప్పుడీ సినిమా షూటింగులో నే రాజశేఖర్ గాయపడ్డారని తెలుస్తోంది. ఆయన కాలి చీలమండకు గాయమైందని టాక్. పరీక్షించిన వైద్యులు చీలమండలో క్రాక్స్ ఉన్నట్లు గుర్తించి వెంటనే ఆపరేషన్ చేశారు. అనంతరం నాలుగు వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. రాజశేఖర్‌కు గాయం కావడంతో సినిమా షూటింగ్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. చిత్రీకరణను తిరిగి వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.లబ్బర్ పందు రీమేక్ విషయానికి వస్తే.. సుమారు 27 ఏళ్ల తర్వాత రమ్యకృష్ణ ఈ సినిమాలో రాజశేఖర్‌కు జోడీగా నటిస్తుండటం విశేషం. ఈ సినిమాతో పాటు రాజశేర్ మరో పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. నవంబర్ 25న కొత్త సినిమా చిత్రీకరణలో ఆయనకు గాయాలు అయ్యాయి. మేడ్చల్ సమీపంలో యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ చేస్తుండగా కాలికి గాయాలు అయ్యాయి. యూనిట్ సన్నిహిత వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం%ౌ% రాజశేఖర్ కుడి కాలికి బలమైన గాయాలు అయ్యాయి. మడమ దగ్గర పెద్ద ఇంజ్యూరీ అయినట్టు తెలిసింది. గాయమైన వెంటనే హుటాహుటిన యూనిట్ సభ్యులు ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు వెంటనే సర్జరీ చేశారు. సుమారు మూడు గంటల పాటు సర్జరీ జరిగింది. బలమైన గాయం కావడంతో బోన్ బయటకు వచ్చిందని, అందువల్ల సర్జరీకి మూడు గంటలు పట్టిందని సమాచారం. సర్జరీలో భాగంగా రాజశేఖర్ కాలిలో ప్లేట్స్ %ఉ% వైర్ అమర్చారు. దీని వల్ల త్వరగా రికవరీ అవుతారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. నొప్పి భరిస్తూ రాజశేఖర్ సర్జరీ చేయించుకున్నారని, ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని యూనిట్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన రికవరీ అవుతున్నారు.సర్జరీ తర్వాత మూడు నుంచి నాలుగు వారాల పాటు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని రాజశేఖర్ కు వైద్యులు తెలిపారు. ముఖ్యంగా గాయమైన కాలిని ఎట్టిపరిస్థితుల్లోనూ కదపకూడదని చెప్పారు. అందువల్ల కొన్ని రోజుల పాటు ఆయన చిత్రీకరణలకు దూరంగా ఉంటారు. జనవరి 2026 లో మళ్ళీ షూటింగ్ ప్రారంభించవచ్చు.రాజశేఖర్ కు ఈ విధంగా గాయాలు కావడం మొదటిసారి కాదు. నవంబర్ 15, 1989లో 'మగాడు' షూటింగ్ చేస్తున్న సమయంలోనూ ఆయనకు గాయమైంది. అప్పుడు ఎడమ కాలికి గాయమైతే, ఇప్పుడు కుడి కాలికి గాయమైంది. ఇప్పుడు 35 ఏళ్ళ తర్వాత నవంబర్ నెలలో మళ్ళీ ఆయనకు గాయమైంది. గాయాలను సైతం లెక్క చేయకుండా యాక్షన్ సీన్లు చేస్తున్నారు. రాజశేఖర్ అప్ కమింగ్ ప్రాజెక్ట్ 'బైకర్'. అది కాకుండా మరో రెండు సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాల టైటిల్స్ ఖరారు చేయలేదు. రికవరీ తర్వాత ఆ రెండు సినిమాల చిత్రీకరణలు మొదలు అవుతాయి.

# నడుము అందాలతో ఆగం చేయకే పిల్లా.



అందాల చిన్నది రాశి సింగ్ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. నడుము అందాలను చూపిస్తూ, ఆరెంజ్ కలర్ డ్రెస్‌తో ప్రతి ఒక్కరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ హల్ చల్ చేస్తున్నాయి.యంగ్ బ్యూటీ రాశి సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది శశి అనే మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ తెలుగు అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. అంతే కాకుండా ఈ బ్యూటీ నటనకు కూడా మంచి మార్కులే పడ్డాయి.యంగ్ బ్యూటీ రాశి సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది శశి అనే మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ తెలుగు అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. అంతే కాకుండా ఈ బ్యూటీ నటనకు కూడా మంచి మార్కులే పడ్డాయి.మొదటి మూవీతోనే తన అంద, అభినయంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసిన ఈ చిన్నది తర్వాత వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అవుతుంది అనుకున్నారు. కానీ ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు.మొదటి మూవీతోనే తన అంద, అభినయంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసిన ఈ చిన్నది తర్వాత వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అవుతుంది అనుకున్నారు. కానీ ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు.ఈ మధ్య ఈ బ్యూటీ హీరో రాజ్ తరుణ్ సరసన పాంచ్ మీనార్ మూవీలో నటించిన విషయం తెలిసిందే. సినిమాలే కాకుండా ఈ బ్యూటీ వెబ్ సిరీస్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. 3 రోజెస్ అనే వెబ్ సీరీస్ సీజన్‌లో ఈ బ్యూటీ కీలక పాత్రలో కనిపించి మెప్పించనుంది.ఈ మధ్య ఈ బ్యూటీ హీరో రాజ్ తరుణ్ సరసన పాంచ్ మీనార్ మూవీలో నటించిన విషయం తెలిసిందే. సినిమాలే కాకుండా ఈ బ్యూటీ వెబ్ సిరీస్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. 3 రోజెస్ అనే వెబ్ సీరీస్ సీజన్‌లో ఈ బ్యూటీ కీలక పాత్రలో కనిపించి మెప్పించనుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. చీరలో తన అందాల హొయలు చూపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. చీరలో తన అందాల హొయలు చూపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.ఈ క్రమంలోనే ఈ అమ్మడు, తాజాగా ఆరెంజ్ కలర్ డ్రెస్‌తో తన క్యూట్ నెస్‌తో ఆకట్టుకుంటుంది. ఇందులో ఈ ముద్దుగుమ్మ అందాలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. దీంతో నీ నడుము అందాలతో ఆగం చేయకంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.ఈ క్రమంలోనే ఈ అమ్మడు, తాజాగా ఆరెంజ్ కలర్ డ్రెస్‌తో తన క్యూట్ నెస్‌తో ఆకట్టుకుంటుంది. ఇందులో ఈ ముద్దుగుమ్మ అందాలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. దీంతో నీ నడుము అందాలతో ఆగం చేయకంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.

# ఇరగదీసిన ఇమ్మాన్యుయేల్




బిగ్ బాస్ సీజన్ 9 చివరి దశకు వచ్చేసింది. ఫైనల్ కు దగ్గరపడుతున్న క్రమంలో టైటిల్ రేస్ ముఖ్యంగా కల్యాణ్ తనుజ మధ్య జరుగుతోంది. ఇమ్మాన్యువెల్, సంజనా కూడా స్ట్రాంగ్ కాంటెండర్స్‌గా ఉన్నారు. ఈ వారం నామినేషన్స్ లో క్యాప్టెన్ కల్యాణ్ కు ఇచ్చిన పవర్‌తో ఎవరైనా ఒక నామినేటెడ్ కొంటెస్టెంట్‌ను సేఫ్ చేసి, మరొకరిని డేంజర్ జోన్‌లోకి తీసుకురావచ్చు. ఈ ట్విస్ట్ వల్ల హౌస్‌లో అలయన్సెస్ షేక్ అయ్యాయి. ఇక బిగ్ బాస్ హౌస్ మెంబర్స్ కు బాక్స్ ఆఫ్ ఇంపాక్ట్ అనే టాస్క్ ఇచ్చాడు. హౌస్‌లోకి ఆరు బాక్సులు పంపించాడు బిగ్‌బాస్. ఇందులో 0 %-% 2,50,000 వరకూ నంబర్లు ఉన్నాయి. ఆ బాక్స్ ల్లో ఉన్న పాయింట్స్ ను ఒకొక్కరికి కేటాయించాలి అని చెప్పాడు బిగ్ బాస్.కాగా ఇమ్మానుయేల్ 2,50,000, తనూజకి 2,00,000, డీమాన్‌కి 1,50,000, సుమన్ శెట్టికి 1,00,000, భరణికి 50,000 ఇచ్చారు హౌస్ మేట్స్ ఇక చివరిగా మిగిలిన 0ని సంజనకి ఇచ్చారు. దాంతో సంజన కాసేపు వాదన పెట్టుకుంది. సంజనకు ఇమ్మాన్యుయేల్, డీమన్ సపోర్ట్ చేశారు కానీ మిగిలిన వారు ఆమెకు 0ఇవ్వాలని నిర్ణయించారు. దాంతో నేను ఎంత ఆడినా కూడా నాకు ఇచ్చింది జీరో అంటూ కన్నీళ్లు పెట్టుకుంది సంజన. జీరో రావడంతో బిగ్ బాస్ సంజనను జైలుకు పంపాడు.ఆతర్వాత ఈ వారం హౌస్ లో ఉన్న అందరి భవిష్యత్తు ప్రేక్షకుల చేతుల్లో ఉంది.. అని బిగ్ బాస్ ఓ అనౌన్స్ మెంట్ ఇచ్చాడు. ఇప్పటి నుంచి మీరు యుద్దాలు చేయాల్సి ఉంటుంది. మీ ప్రదర్శనను బట్టే మీ స్కోర్ బోర్డు లెవల్ పెరుగుతుంది. తద్వారా ఫైనలిస్ట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది అని చెప్పాడు బిగ్ బాస్. ఈవారం టాప్ వన్ లో నిలిచిన వారు నామినేషన్స్ నుంచి సేవ్ అవుతారు అని అనౌన్స్ చేశాడు బిగ్ బాస్. అలాగే టాప్-2గా నిలిచే ఇద్దరు సభ్యులు ప్రేక్షకులను ఓట్ అపీల్ చేసుకొని వారి నిర్ణయంతో సేవ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. లీడర్ బోర్డు లో చివరిగా ఉన్న హౌస్ మెట్ ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉంది అని చెప్పాడు. దాంతో పాటు సంజన మొదటి ఛాలెంజ్ లో పాల్గొనే ఛాన్స్ లేదు అని చెప్పాడు బిగ్ బాస్. కాగా మొదటి యుద్ధం స్వింగ్ జరా అనే టాస్క్ ఇచ్చాడు బిగ్ బాస్. ఈ టాస్క్ కు కళ్యాణ్ సంచలక్ గా ఉన్నాడు. ఈ టాస్క్ లో ఇమ్మాన్యుయేల్ అదరగొట్టాడు. అతనే విన్ అయ్యి మొదటి స్థానంలో నిలిచాడు. కాగా భరణి, డీమాన్, తనూజ చివరిగా సుమన్ శెట్టి నిలిచారు.

# అదిరిపోయే లుక్‌లో అందాల భామ

అందాల ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది.అందాల ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైన ఫిదా అవ్వాల్సిందే. ఈ చిన్నది కాంతార చాప్టర్ 1 మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ రేంజ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది.అందాల ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైన ఫిదా అవ్వాల్సిందే. ఈ చిన్నది కాంతార చాప్టర్ 1 మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ రేంజ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది.రుక్మిణి వసంత్ సప్త సాగరాలు దాటి అనే సినిమాతో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. తర్వాత కాంతార చాప్టర్ 1 మూవీలో యువరాణిలా తన అంద చందాలతో అందరినీ కట్టి పడేసి తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. రుక్మిణి వసంత్ సప్త సాగరాలు దాటి అనే సినిమాతో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది.



తర్వాత కాంతార చాప్టర్ 1 మూవీలో యువరాణిలా తన అంద చందాలతో అందరినీ కట్టి పడేసి తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.ఈ కన్నడ బ్యూటీ బెంగళూరుకు చెంది ఆర్మీ కుటుంబం నుంచి వచ్చింది. ఈ అమ్మడు నాన్న కల్నల్ వసంత్ వేణుగోపాల్, తల్లి సుభాషిణి, వీరికి ఒక చెల్లి కూడా ఉంది. రుక్మిణి వసంత్ సినిమాలపై ఉన్న ఇట్రస్ట్‌తో మోడలింగ్ లోకి అడుగు పెట్టి, చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది.ఈ కన్నడ బ్యూటీ బెంగళూరుకు చెంది ఆర్మీ కుటుంబం నుంచి వచ్చింది. ఈ అమ్మడు నాన్న కల్నల్ వసంత్ వేణుగోపాల్, తల్లి సుభాషిణి, వీరికి ఒక చెల్లి కూడా ఉంది. రుక్మిణి వసంత్ సినిమాలపై ఉన్న ఇట్రస్ట్‌తో మోడలింగ్ లోకి అడుగు పెట్టి, చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది.కన్నడ మూవీ బీర్బల్ ట్రైయాలజీ సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి, మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత హిందీలో అప్ స్టార్ట్స్ అనే మూవీతో అరగేట్రం చేసింది. కానీ ఈ రెండు సినిమాలో రాని గుర్తింపు సప్తసాగరాలు దాటి మూవీతో సంపాదించుకుంది.కన్నడ మూవీ బీర్బల్ ట్రైయాలజీ సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి, మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత హిందీలో అప్ స్టార్ట్స్ అనే మూవీతో అరగేట్రం చేసింది. కానీ ఈ రెండు సినిమాలో రాని గుర్తింపు సప్తసాగరాలు దాటి మూవీతో సంపాదించుకుంది.ఇక ఈ మూవీ తర్వాత కాంతార చాప్టర్ 1లో నటించి పాన్ ఇండియా లెవల్‌లో గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు ఎన్టీఆర్ నీల్ చిత్రంలో హీరోయిన్‌గా చేస్తుంది. అంతే కాకుండా పలు సినిమాల్లో ఛాన్స్ కొట్టేసినట్లు సమాచారం. ఇక ఈ మూవీ తర్వాత కాంతార చాప్టర్ 1లో నటించి పాన్ ఇండియా లెవల్‌లో గుర్తింపు సంపాదించుకుంది. ఈ అమ్మడు ఎన్టీఆర్ నీల్ చిత్రంలో హీరోయిన్‌గా చేస్తుంది. అంతే కాకుండా పలు సినిమాల్లో ఛాన్స్ కొట్టేసినట్లు సమాచారం.

# ఓం శాంతి శాంతి శాంతిః




తరుణ్‌భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఏఆర్ సజీవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సోమవారం టీజర్‌ను లాంచ్ చేశారు. గ్రామీణ నేపథ్యంలో సహజమైన హాస్యం, డ్రామా కలబోతగా టీజర్ ఆకట్టుకుంది. ఇందులో చేపల వ్యాపారి అంబటి ఓంకార్ నాయుడు పాత్రలో తరుణ్‌భాస్కర్ కనిపించారు.గోదావరి జిల్లాల నేపథ్యంలో నడిచే హాస్యభరిత చిత్రమిదని, చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుందని దర్శకుడు తెలిపారు. తాను ఎంతో ఇష్టపడి చేసిన సినిమా ఇదని తరుణ్‌భాస్కర్ పేర్కొన్నారు. ఈ సినిమాతో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఖాయమని దర్శకుడు సజీవ్ తెలిపారు. బ్రహ్మానందం, బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జై క్రిష్, నిర్మాతలు: సృజన్ యరబోలు, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు.

# ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన బ్యూటీ



2024కు త్వరలోనే గుడ్ బై చెప్పనున్నాం. ఇక ఈ ఏడాది సినిమా ఇండస్ట్రీలో చాలా సంఘటనలు జరిగాయి. ఊహించని విధంగా కొంతమంది పెళ్లి చేసుకున్నారు. అలాగే ఇంకొంతమంది విడాకులు తీసుకున్నారు. ఇంకొంతమంది ప్రేమలో పడ్డారు. అదేవిధంగా మరికొంతమంది భామలు స్టార్ డమ్ కూడా తెచ్చుకున్నారు. ఇక కొంతమంది ఈ ఏడాది సినిమాలు చేయకుండా ఉండిపోయారు. మరికొంతమంది వరుస సినిమాలతో దూసుకుపోయారు. ఇక ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన టాలీవుడ్ హీరోయిన్ ఎవరో తెలుసా.? ఆమె చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కానీ ఒక్క సినిమా కూడా విజయం సాధించలేదు అదే విశేషం.. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెసా.?రామ్ చరణ్ పెద్ది సినిమాలో ఛాన్స్ వస్తే నో చెప్పా.. షాకింగ్ విషయం చెప్పిన నటుడుఆమె పేరు ప్రస్తుతం టాలీవుడ్ లో మారు మ్రోగుతుంది. ఏ స్టార్ హీరో సినిమా చూసిన ఆమె కనిపిస్తుంది. అలాగే యంగ్ హీరోల సినిమాలకు కూడా ఆమె మొదటి ఛాయిస్ అవుతుంది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల. కన్నడ భాష నుంచి వచ్చిన ఈ తెలుగమ్మాయి.. తెలుగులో పెళ్ళిసందడి అనే సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత రవితేజ ధమాకా సినిమాతో హిట్ అందుకుంది. ఇక తెలుగులో మహేష్ బాబులాంటి స్టార్ హీరోలతోనూ నటించింది. ఇటీవలే పుష్ప 2లో స్పెషల్ సాంగ్ లోనూ అదరగొట్టింది.ంది ఒకే ఒక్క సినిమా.. రూ.44,250 కోట్లకు మహారాణి.చేసింది ఒకే ఒక్క సినిమా.. అది కూడా స్టార్ హీరోతో.. కట్ చేస్తే రూ.44,250 కోట్లకు మహారాణి.ఇక ఈఏడాది తెలుగులో ఎక్కువ సినిమాలు చేసిన హీరోయిన్ గా నిలిచింది శ్రీలీల. రష్మిక మందన్న ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసింది కానీ ఆమె తెలుగుతో పాటు హిందీలో కూడా నటించింది. కానీ తెలుగులో ఎక్కువ సినిమాలు చేసింది మాత్రం శ్రీలీలనే.. ఈ ఏడాది మొదట్లో రాబిన్‌హుడ్ అనే సినిమా చేసింది. నితిన్ హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆతర్వాత జూనియర్ అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక చివరిగా మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ హీరోగా నటించిన మాస్ జాతర సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794